## 10. సాగు నీటి సంఘం స్వయం సమీక్ష

- ఒక్కొక్క గడిలో ఉన్న పటాన్ని అధారంగా ప్రమాణాలు పని తీరు సూచికలు 4 పాయింట్ల స్కేల్‌ను ఉపయోగించాలి. సూచిక స్థాయిని సూచించడానికి పటం క్రింద భాగాన ఉన్న గుర్రంగా ఉన్న రంగులతో సూచించండి.
- మార్గదర్శక సూత్రాల గురించి గ్రూపు సభ్యులతో చర్చించి వారి పని తీరు స్థాయి గుర్తించేటట్లు సమన్వయం చేయాలి. ఆ తరువాత రంగు స్కెచ్ పెన్నుతో పోస్టరు మీద గుర్తు పెట్టాలి.
- 0-25 పని తీరు ఉంటే ఎర్ర రంగుతో సూచించాలి.
- 26-50 పని తీరు ఉంటే నీలి రంగుతతో సూచించాలి.
- 51-75 పని తీరు ఉంటే పసుపు రంగుతో సూచించాలి.
- 76-100 పని తీరు ఉంటే ఆకు పచ్చ రంగుతో సూచించాలి.

## 11. ఆఖరి గ్రేడింగుకు సమీక్షాంశాలు :

i) భాగస్వామ్యము – చర్చలు మరియు నూతన సాంకేతిక విధానాల ఆచరణ.

| | |
|---|---|
| >17 | $A^+$ |
| 13-14 | A |
| 9-12 | $B^+$ |
| 7-9 | B |
| <7 | C |

ii) పనీ తీరు :

| | |
|---|---|
| <23 | $A^+$ |
| 18-22 | A |
| 13-17 | $B^+$ |
| 7-12 | B |
| <7 | C |

iii) స్వయం యాజామాన్యం :

| | |
|---|---|
| <26 | $A^+$ |
| 20-25 | A |
| 14-20 | $B^+$ |
| 10-13 | B |
| <10 | C |

ఉదా :

1. సా.నీ.సంఘం 17,26, 6 $A^+$ $A^+$ C
2. సా.నీ. సంఘం 14-8-15 A B $B^+$
3. సా.నీ. సంఘం 13-9-27 $B^+$ B $A^+$

## 12. స్వయం సమీక్ష దశ – II

### సాగు నీటి సంఘ యాజామాన్య కమిటితో చర్చలు – 1

- యాజమాన్య కమిటి మెంబర్లందరూ హాజరయ్యేటట్లు చూసుకోవాలి
- సాగు నీటి సంఘం కార్యక్రమాలు ముందుకు నడపడానికి యాజమాన్య కమిటి మెంబర్ల ప్రాముఖ్యత గురించి వివరించండి.
- క్రమం తప్పకుండా చర్చలు, ప్రణాళిక తయారి, సర్య వేక్షణ యొక్క అవసరత వివరించండి.
- సాగు నీటి సంఘం పని తీరును అర్థం చేసుకొని స్థాయిని అంచనా వేసుకొని మెరుగు పరచటానికి కార్యా చరణ ప్రణాళిక తయారు చేసుకొవాలి.
- వివిధ విషయాల మీద సాగు నీటి సంఘంతో చర్చించండి.
- సభ్యులు చర్చించిన విషయాలు మరియు పరిష్కారాలు స్వయం సమీక్ష పటంలో చూపించండి.

### సాగు నీటి సంఘం యాజమాన్య కమిటితో చర్చలు – 2

- పోస్టరు మొత్తం అర్థమయ్యె విధంగా సభ్యులకు వివరించాలి.
- ప్రమాణాలు మరియు సూచికలాధారంగా వారి పని తీరుని వారే రేటింగ్ చేసే విధానాన్ని వివరించాలి.
- మొదటిగా రెండు - మూడు ప్రమాణాలకు సూచికలను బట్టి పని తీరు రేటింగు ప్రక్రియను గ్రూపు సభ్యులతో కలిసి చేయండి.
- మిగిలిన ప్రమాణాలకు ఇద్దరిని సభ్యులను పిలిపించి అదే పద్ధతి ప్రకారం చేయమని చెప్పండి.
- నిర్వహించిన రికార్డులో ఉన్న సమాచారాన్ని వినియోగించేటట్లు ప్రోత్సహించండి. సమాచారాన్ని రికార్డుల ప్రకారం సరి చూడండి.
- ప్రమాణాలు మరియు సూచికలాధారంగా రేటింగ్ చేయండి.
- పని తీరును వ్రాసే ముందు అందరి అభిప్రాయాలు తెలుసుకొని, ఒప్పుకున్న తరువాత మాత్రమే పోస్టర్లో వ్రాయండి.

### సాగు నీటి సంఘం యాజమాన్య కమిటితో చర్చలు - 3

- పని తీరును పోస్టరులో బొట్టు బిల్లలతో కాని రంగు పెన్నులతో కాని సూచించవలెను.
- అన్ని అంశాలు పూర్తయిన తరువాత పోస్టరు క్రింది భాగంలో ఉన్న పట్టికలో మార్కులను వ్రాయండి.
- సభ్యులను మొత్తం మార్కులను లెక్కించమని ప్రోత్సహించండి.
- స్వయం సమీక్ష ప్రమాణాలాధారంగా లభించిన మార్కులు ప్రకారం సాగు నీటి సంఘం గ్రేడును నిర్ణయించమని చెప్పండి.
- పదకొండో పాయింట్‌లో వున్న సమీక్షాంశాల Creteria ఆధారంగా ఏ గ్రేడులోకి వస్తారో వారినే తెలపమనండి.
- అందరు అభిప్రాయాలు సేకరించి ఒప్పుకున్న తరువాత గ్రేడుని నిర్ణయించుకోమనండి.

### సాగు నీటి సంఘం యాజమాన్య కమిటితో చర్చలు - 4

- పని తీరును మెరుగు పరచుకోవటానికి చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించండి. చేయవలసిన కార్యక్రమాల లిస్టును తయారు చేసి ఏ నెలలో, ఏమి చేస్తారో కార్యాచరణ ప్రణాళిక తయారు చేపించండి.
- సాగు నీటి సంఘం కార్యదర్శిని కార్యాచరణ ప్రణాళికలో ఉన్న అంశాలను వ్రాసుకోమనండి.
- నెలవారి మేనేజింగ్ కమిటి సమావేశాలలో ఈ విషయాల గురించి చర్చించమని చెపండి.

### సాగు నీటి సంఘం యాజమాన్య కమిటితో చర్చలు - 5

- కార్యాచరణ ప్రణాళిక అమలు చేయలంటే సాగు నీటి శాఖ నుండి ఎలాంటి సహకారం కావాలో చర్చించండి. తప్పకుండా సహకరిస్తామని తెలుపండి.
- తరువాత జరగబోయే మీటింగుకు తేదిని నిర్ణయించండి.
- సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపవలయును.
- ఆఫీసు వినియోగానికి సమాచారాన్ని పోస్టరు మరియు స్వయం సమీక్ష విధానం - కరదీపిక మీద వ్రాయవలెను.

## 13. ఆఫీసులో చేయవలసిన పని :

- ఒక పేజి ప్రాసెస్ రిపోర్టు తయారు చేయవలెను. నిర్వహణ మరమ్మత్తుల పని ఎలా జరిగింది, మీటింగ్‌లో చర్చించిన విషయాలు, కార్యాచరణ ప్రణాళిక గురించి వ్రాయండి.
- భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాలు చర్చించండి.
- సేకరించిన సమాచారాన్ని కంప్యూటర్‌లో క్రోడికరించండి, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుంది.
- ఇదే పద్ధతిలో ప్రతి మూడు నెలలకొకసారి సాగునీటి సంఘం స్వయం సమీక్ష నిర్వహించుకొని ప్రమాణాలు మరియు సూచికల స్థాయిని మెరుగుపరుచుకొనుటకు చేపట్టవలసిన కార్యక్రమాలకు కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని అమలు చేసుకోవలెను. ఇదే పద్ధతి నిరంతరం కొన సాగించుటవలన సాగునీటి సంఘం సుస్థిరంగా పనిచేస్తూ రైతుల పురోగతికి తోడ్పడుతుంది.

# భాగస్వామ్య సాగు నీటి యాజమాన్యం

## సాగు నీటి సంఘాల స్వయం సమీక్ష విధానం కొరకు మార్గదర్శక సూత్రాలు

నీటి పారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

### భాగస్వామ్య సాగు నీటి యాజమాన్య ముఖ్య సూత్రాలు – 1

1. వికేంద్రీకరణ సామూహిక యాజమాన్యం అనే ముఖ్య సూత్రాలు పాటించుట
2. వనరుల సమీకరణ మరియు సాగు నీటి యాజమాన్యంతో సాగు నీటి సంఘ సాధికారిత.
3. సమాన నీటి యాజమాన్యంతో కాల్వ చివరి ప్రాంత రైతుల సమస్యలను తగ్గించుట.
4. పని తీరుపై దృష్టి కేంద్రికరించి సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుట.

### భాగస్వామ్య సాగు నీటి యాజమాన్య ముఖ్య సూత్రాలు – 2

- ప్రాధమిక మరియు ద్వితీయ లబ్ధిదారుల సామర్థ్య పెంపుదలకు ప్రాముఖ్యత.
- వాటర్ బెడ్జెట్ (Water Budget) మరియు వాటర్ ఆడిట్ (Water Audit) తయారు చేయుట.
- ప్రతి సంవత్సరం సాగు నీటి వినియోగ ప్రణాళిక తయారు విధానాన్ని ప్రవేశపెట్టుట.
- సమర్థవంతమైన సాగు నీటి యాజమాన్యానికి మెరుగైన సాంకేతిక విధానాలను పాటించుట.

### 3. సాగునీటి సంఘం స్వయం సమీక్ష ఎందుకు?

- సాగు నీటి సంఘం యొక్క విధులు మరియు బాధ్యతలు తెలుసుకొని పని తీరు స్థాయిని అంచనా వేసుకోనుటకు.
- సాగు నీటి సంఘం అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు చేపట్టి, సాగు నీటి వసతులు ద్వారా పొందే లాభాలను పెంపొందించుట.
- సాగు నీటి సంఘ మెంబర్ల ద్వారా అవసరాలను తీర్చే విధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొనుటకు.
- లక్ష్యాలను సాధించటానికి అవసరమైన సూచనలు ఇచ్చి ముందు సాగే విధంగా చేయుటకు.

### 4. భాగస్వామ్య పరిస్థితుల విశ్లేషణ :

- ప్రస్తుతం సాగు నీటి సంఘం పని తీరును తెలుసుకొనుటకు.
- భాగస్వామ్య సాగు నీటి యాజమాన్య విధానాన్ని తెలుసుకొనుటకు.
- సమర్థ నీటి వినియోగ విధానాన్ని తెలుసుకునేందుకు.
- కాల్వ చివరి ప్రాంత సమస్యల తీవ్రత.
- సాగు నీటి వ్యవస్థ పని చేయు తీరు.
- నిర్వహణ మరియు మరమ్మత్తుల స్థాయి.

### 5. స్వయం సమీక్ష చేసేముందు.

- కార్యక్రమం నిర్వహింపబడే స్థలం, సమయం ముందుగానే అందరికీ తెలియపరచాలి.
- వ్రాయటానికి అవసరమైన సామాగ్రితో తయారు ఉండాలి. (రంగు పెన్నులు, పెన్సిళ్ళు, రబ్బర్లు, ఇతరములు)
- అన్ని వర్గాల ప్రతి నిధులు పాల్గొనేటట్లు చూసుకోవాలి.

### 6. స్వయం సమీక్ష చేసేటప్పుడు దృష్టిలో ఉంచు కోవల్సిన కీలకాంశాలు:

- సాగు నీటి సంఘం ప్రతి నిధులు / సభ్యులు ప్రాతినిధ్యాన్ని సరి చూసుకోవాలి.
- గ్రూపులో కాల్వ మొదలు, మధ్య మరియు చివరి ప్రాంత రైతులుండేటట్లు చూడాలి.
- రైతులందరూ పాల్గొనేటట్లు ప్రోత్సహించాలి. అందరు ఆమోదించిన తరువాత మాత్రమే చార్టులో వ్రాయాలి.
- మార్కులు వ్రాయటం లేదా రంగు బొట్లతో చార్టులో సూచించాలి.
- పూర్తిగా చర్చలు జరిగి ఒప్పుకున్న తరువాత మాత్రమే చార్జులో వ్రాయాలి.

### 7. ముఖ్యంగా పాల్గొనవలసిన వారు:

- సాగు నీటి సంఘ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు ప్రాదేశిక సభ్యులు.
- సాగు నీటి సంఘం పరిధిలో ఉన్న గ్రామాల ప్రతి నిధులు మరియు సభ్యులు.
- గ్రామ కార్యదర్శి మరియు సమర్థ అధికారి (Competent Authority).

### 8. సాగు నీటి సంఘం స్వయం సమీక్ష దశ – I

#### i) తయారిలో ఉంచుకోవల్సిన అంశాలు:

- స్వయం సమీక్ష ఎందుకు అనే ప్రశ్నతో సభ్యులతో చర్చ మొదలు పెట్టి, కార్యాచరణ ప్రణాళిక చేయడానికి మరియు సాగు నీటి సంఘాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది.
- ద్వితీయ సమాచారాన్ని సర్కిల్ ఆఫీసు మరియు రెవెన్యూ శాఖ నుండి సేకరించవలెను.
- సాగు నీటి సంఘం పరిస్థితులు తెలుసుకొని ఉండవలెను.
- పోస్టర్ల వినియోగించే విధానం, పద్ధతుల గురించి అర్థమయ్యేటట్లు చెప్పవలయును.
- సాగు నీటి సంఘం స్వయం సమీక్ష సమన్వయం (Fecilation) చేయుటకు గ్రూపులను ఏర్పాటు చేయవలెను.
- గ్రూపు (టీం సభ్యులకు) సభ్యులకు స్వయం సమీక్ష నిర్వహణ మీద శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్వహించి, అవగాహన కల్పించాలి.
- సాగు నీటి శాఖ సంబంధిత అధికారులతో కలిసి సాగునీటి సంఘం స్వయం సమీక్షను నిర్వహించుటకు షెడ్యూలు తయారు చేసుకోవలయును.

#### ii) సాగు నీటి సంఘం స్థాయిలో తయారు చేయవలసినవి :

- నీటి పన్ను డిమాండ్, వసూళ్ళు, బకాయిల పట్టిక, సాగు నీరు అందిన ప్రాంతం, కాల్వచివరి సమస్యలున్న ప్రాంతము, పంటల వివరాల సమాచారాన్ని సాగు నీటి శాఖ, రెవెన్యు శాఖ నుండి సమాచారాన్ని తీసుకొని ఉండవలెను.
- పనీ తీరు సూచికల సమీక్షాంశాల సమచారాన్ని ఫీల్డ్‌కు వెళ్ళే ముందే వివరించవలెను.
- కార్యక్రమం నిర్వహించుటకు సమయము, స్థలం, తేదీని ముందే నిర్ణయించుకోవలయును.
- సాగు నీటి సంఘ సభ్యులకు మేనేజింగ్ కమిటి వారికి, సంబంధిత గ్రామాల ప్రతి నిధులకు ముందుగా సమాచారాన్ని తెలియపరచాలి.
- వసతులు/సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించుకోవాలి (Transect walk, walk through survey చేయుటకు)

#### iii) సాగు నీటి వ్యవస్థ / పరిధి అంచనా.

- ప్రాధమిక మరియు ద్వితీయ లబ్ధిదారుల సామర్థ్య పెంపుదలకు ప్రాముఖ్యత.
- walk through survey ద్వారా సాగు నీటి వ్యవస్థ పని తీరును అంచనా వేయవచ్చు.
- Transect walk, చేయడం ద్వారా, పారదర్శకత (Transparency) కొరకు ఎలాంటి పద్ధతులు పాటిస్తున్నారో తెలుసుకోవచ్చు.
- గ్రామంలోకి వెళ్ళి చూస్తున్నపుడు గ్రామస్థులతో సామాజిక తనిఖీ పటం (Social Audit Board), వర్క్ బోర్డ్‌ల (Work Board) గురించి అడిగి తెలుసుకొవచ్చు.
- ట్రాన్ సెక్ట్ వాక్ చేసేటపుడు అయకట్టు ప్రాంతం, పంటలు, నీటి వినియోగ స్థాయి, - కాల్వ చివరి ప్రాంత సమస్యల గురించి తెలుసుకోవచ్చు.

### 9. సాగునీటి స్వయం సమీక్ష - ప్రమాణాలు మరియు సూచికలు

#### i) నాలుగు ప్రమాణాలు 15 సూచికలకు 4 పాయింట్లతో సాధించిన మార్కులను బట్టి గ్రేడు నిర్ధారించబడును.

1. భాగస్వామ్యం మరియు చర్చలు
2. పనితీరు
3. స్వయం యాజమాన్యం
4. నూతన సాంకేతిక పద్ధతులు ఆచరణ

#### ii) భాగ స్వామ్యం - చర్చలు

- నీ గురించి నీవు పరిచయం చేసుకొని కార్యక్రమ ఉద్దేశ్యాన్ని సభ్యులకు వివరించవలెను.
- సాగునీటి సంఘ ప్రాత మరియు భాధ్యతలు గురించి వివరిస్తూ, మేనేజింగ్ కమిటి మరియు సర్వ సభ్య సమావేశాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యత తెలియజేయవలెను.
- సాగు నీటి యాజమాన్యంలో సాగు నీటి సంఘ సభ్యుల భాగస్వామ్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించండి.
- మంచి సాగు నీటి సంఘం యొక్క సూచికలు ఏమిటో చెప్పమని బృంద సభ్యులను అడిగి చార్టు మీద వ్రాయాలి.
- పోస్టరు గురించి బృంద సభ్యులకు వివరించడి. తరువాత బృందం నుండి ఇద్దరు సభ్యులను పిలచి, బృంద సభ్యులతో పోస్టరులో మిగిలిన అంశాల మీద చర్చించి నింపమని చెప్పండి.
- ప్రమాణాలు మరియు సూచికలు 4 పాయింట్లు స్కేలు గురించి వివరించండి.

#### iii) పని తీరు :

- సమర్థ నీటి వినియోగం మీద చర్చను ప్రారంభించి, నీటి పన్ను వసూలు అయిన శాతం, పంటల వారిగా పన్ను చార్జి, పన్ను కట్టే పద్ధతి, అదనపు నిధుల సమీకరణ గురించి చర్చిస్తూ స్థాయి అర్థం చేసుకునే ప్రయత్నం చేయండి. తరువాత పోస్టరు గురించి వివరించండి.
- నిర్వహణ మరియు మరమ్మత్తు పనులను చేయుటకు, తిరిగి వచ్చిన పన్ను (ప్లవ్ బ్యాక్) మొత్తం రూపాయిలను ఎలా వినియోగిస్తున్నారు. పారదర్శకత కొరకు ఎలాంటి పద్ధతులు పాటిస్తున్నారు. నీటి పన్ను ఎవరు వసూలు చేస్తారు, పన్ను కట్టిన మొత్తంలో సాగు నీటి సంఘానికి తిరిగి వచ్చే శాతం ఎంత ?
- గ్రూపు నుండి మరో ఇద్దరు సభ్యులను పిలిచి పని తీరు ప్రమాణాలను పోస్టరు మీద నింపమని చెప్పండి.

#### iv) స్వయం యాజమాన్యం

- సూచికలు మరియు 4 పాయింట్లు ప్రమాణం గురించి వివరించండి.
- సభ్యులతో చర్చలు కొనసాగిస్తూ - సాగు నీటి సంఘం పుస్తకాలను ఎవరు వ్రాస్తారు. ఎన్ని రకాల పుస్తకాలు వ్రాస్తారు. ఎప్పుడెప్పుడూ వ్రాస్తారని అడగండి.
- నీటి విడుదల ప్రణాళిక ఎవరు తయారు చేస్తారు, దానిని ఎలా అమలు చేశారు, రైతులందరికీ సౌకర్యంగా ఉన్నదా ? లేదో తెలుసుకోండి.
- కల్వ చివరి నీరు అందని ప్రాంతం ఎన్ని ఎకరాలు? ఆ ప్రాంతాన్ని గుర్తించారు? ఈ సమస్యని తగ్గించటానికి వ్యూహాలు ఏమిటి ? వారబంది పద్ధతి పాటిస్తూన్నారా? కాల్వ చివరి భూముల రైతులకు నీరు ఇవ్వగలుగుతారా ?
- డిమాండ్ ఎలా మదింపు చేస్తారు సాగు నీటి పన్ను డిమాండ్ ఎంత? ఉమ్మడి ఆజమాయషిలో ఎవరెవరు పాల్గొంటారు ? నీటి పన్ను ఎవరు వసూలు చేస్తారు ?
- నీటి పన్ను వసూలు అయిన మొత్తం ఎంత శాతం సాగు నీటి సంఘానికి వస్తుంది. ఎలా ఖర్చు పెడతారు.
- నిర్వహణ మరియు మరమ్మత్తు పనులు ఎవరు గుర్తిస్తారు ? ఎవరు అమలు చేస్తారు ? పారదర్శకత కొరకు ఏ పద్ధతులు పాటిస్తారు, రైతులకు పనుల ఖర్చుల వివరాల గురించి ఎలా తెలియజేస్తారు.
- సాగు నీటి పంపిణీలో వచ్చే వివాదాలను ఎలా పరిష్కరిస్తారు. ఎవరు పరిష్కరిస్తారు ? పోలీస్ స్టేషన్‌లోనా ? సాగు నీటి సంఘంలోనా ?

#### v). నూతన సాంకేతిక పద్ధతుల ఆచరణ :

- సాగు నీటి సంఘం సమస్యల పరిష్కారాలకు రకరకాల పద్ధతులు పాటించవచ్చు అలాగే వేరే ప్రాజెక్టులలో సాగు నీటి సంఘాలు పాటిస్తున్న కొత్త పద్ధతుల గురించి తేలియజేయండి.
- సాగు నీటి సంఘం మొదలు పెట్టిన నూతన విధానాలు గురించి చర్చించండి పలు క్రొత్త విషయాలను అమలు చేయడానికి సలహాలు చెప్పమని వాటిని రికార్డులో వ్రాయించండి.
- స్థానికంగా ఉన్న విషయాలను పరిష్కరించటానికి, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాలు కనుకొమనండి.
- సామూహిక కార్యక్రమాలు చేస్తే అభినందించండి, సాగు నీటి సంఘం ప్రభావంతంగా పనిచేస్తే అది అందిరికీ అందరకి మార్గదర్శకం అవుతుందని చెప్పండి.